విద్యార్థి అదృశ్యం



విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరక ముడిదాం మండలం గర్భాం గ్రామానికి చెందిన రాగోలు ప్రవీణ్ కుమార్ (15), మంగళ వారం సాయంత్రం నుండి కనబడుటం లేదని బుదరాయవలస ఎస్ఐ బి.లోకేశ్వర రావు తెలిపారు. వివరాలు ఇలావున్నాయి. గర్భాం గ్రామానికి చెందిన రాగోల్ ప్రవీణ్ కుమార్ . గర్భం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్నారని ఎస్ఐ అన్నారు. మంగళవారం సాయంత్రం నుండి విద్యార్థి కనిపించటం లేదని తండ్రి పైడిరాజు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగు తుందని తెలిపారు. అదృశ్యం అయిన విద్యార్థి గర్భాం గ్రామంలో వున్న రాగోలు పైడిరాజు గృహానికి వెళ్లి తల్లితండ్రులును వివరాలు అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది మొబైల్ నెంబర్లు కు 9121109476, 9121109466 సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

ప్రతీ ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరం కావాలి

జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం, రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యువత, విద్యార్థులతో ఆర్టీసి కాంప్లెక్స్ నుండి సి.ఎం.ఆర్. జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం. దీపిక పిలుపునిచ్చారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో విజయనగరం 1వ, 2వ పట్టణ, రూరల్, ఆర్మ్ డ్ రిజర్వు పోలీసులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, విజయ నగరం పట్టణం ఆర్టీసి కాంప్లెక్సు నుండి సి.ఎం.ఆర్.వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, ప్రజలకు, యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ ఎం. దీపిక ముఖ్య అతిథిగా హాజరై, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ - మత్తు పదార్థాల వినియోగంకు యువత దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణ, వినియోగించే వారి సమాచారాన్ని డయల్ 100 లేదా టాస్క్ ఫోర్స్ సిఐ - 9121109416 కు అందించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణ కేసుల్లో ఎవరైనా యువత ఒకసారి చిక్కుకొని, అరెస్టు అయినట్లయితే, ఇక వారి భవిష్యత్తు నాశనమైనట్లేనన్నారు. నిందితులపై నేరం రుజువు అయినట్లయితే 10సం.లకు పైబడి జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణ కేసుల్లో నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. చెడు సహవాసాలతో, వ్యసనాలకు యువత బానిసై లక్ష్యంకు దూరం కావద్దన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడే యువత శారీరక రుగ్మతలకులోనై, జ్ఞాపకశక్తి కోల్పోయి, విచక్షణ, విజ్ఞత కోల్పోయి, నేరాలకు పాల్పడుతూ, దురదృష్టవసాత్తు కేసుల్లో నిందితులుగా మారుతూ, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జిల్లాను మాదక ద్రవ్యరహితంగా మార్చేందుకు, యువతకు మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు, విద్యా సంస్థలు,ముఖ్య కూడళ్ళలో హెరీర్డింగులను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను విద్యార్థులు, ప్రజలు, యువతకు వివరిస్తూ, స్థానిక పోలీసులు కళాశాలలు, పాఠశాలలను సందర్శించి జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పట్టణం ఆర్టీసి కాంప్లెక్స్ నుండి రైల్వే స్టేషను మీదుగా సి.ఎం.ఆర్. జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్ళి, మానవ హారంగా ఏర్పడి, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రతిజ్ఞ చేసారు. ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఈ ర్యాలీని అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, 2వ పట్టణ సిఐ కె.రామారావు, ఎస్బీ సీఐ కె.కె.వి.విజయనాథ్, సిసిఎస్ సిఐ సత్యన్నారాయణ, ఆర్ ఐ లు ఎన్. గోపాల నాయుడు, ఆర్. రమేష్ కుమార్, భగవాన్, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేశల అప్పారావు, సైకాలజిస్టు డా. హిమబిందు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతి నగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్పెషల్ అధి కారి మన్మథరావు ద్రవ్యాల మానవ అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా బుధవారం స్థానిక శ్రీ భవిష్య కాలేజీ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సదస్సులో యువత మాదక ద్రవ్యాల వల్ల ఎలా జీవితాలు నాశనం అవుతున్నాయా? వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పూసపాటి రేగ : మొత్తం దంతాలకు బానిసలు కాకూడదని, మంచి భవిష్యత్తు నాశనం చేసుకో వద్దని నినాదాలు స్థానిక ఎస్సై సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ బుధవారం ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ దినం పురస్కరించుకొని అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వాహన చోదకులు, యువత పాల్గొన్నారు.

అన్ని జాగ్రత్తలతో వీధి కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అన్ని జాగ్రత్తలతో వీధి కుక్కలకు సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహించామని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు ఆదేశాల మేరకు బుధవారం కొత్తపేటలో ఉన్న స్టెరిలైజేషన్ సెంటర్ కు చేరుకుని కుక్కలకు నిర్వహిస్తున్న శాస్త్ర చికిత్సలు, యాంటీ రాబిస్ టీకాలు చేపట్టే విధానాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. పశు సంవర్ధక శాఖ, జంతు సంక్షేమ సంఘం, బ్లూ క్రాస్ మరియు ప్రజారోగ్య శాఖ సంయుక్త పర్యవేక్షణలో కుక్కలకు వ్యాధి నిరోధక, సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్టెరిలైజేషన్ సెంటర్ కు చేరుకున్న కమిటీ సభ్యులు ముందుగా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్ర వాతావరణంలో కుక్కలకు చికిత్సలు ప్రారంభించారు. అనంతరం నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ 19 నుండి నేటి వరకు 1,395 కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలను, సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలను నిర్వహించామన్నారు. శస్త్ర చికిత్సలు పూర్తయిన వెంటనే 6 రోజులపాటు ప్రత్యేక పర్యవేక్షణలో స్టెరిలైజేషన్ సెంటర్ వద్ద వాటిని ఉంచుతున్నామన్నారు. వాటికి అవసరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పూర్తి ఆరోగ్యానికి చేరుకున్న కుక్కలను విడిచి పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ సర్జన్ టి. మోహన్, జంతు సంక్షేమ సంఘం అధ్యక్షులు లోగిస రామకృష్ణ, బ్లూ క్రాస్ ప్రతినిధి మద్దిల సోంబాబు, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - గుర్ల : మండలంలోని పాలవలస గ్రామంలో సర్పంచ్ పొట్నూరు కనకమ్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపడు తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, పూడికలను తొలగించడంతో పాటు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాలువలు, మురికినీటి నిల్వ ప్రాంతాల వద్ద బ్లీచింగ్ చల్లడం తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేపట్టడం వంటివి చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

ఎంపీడీఓకి వాలంటీర్ వినతిపత్రం

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ గ్రామ సచివాలయంలో గతంలో పనిచేసిన వాలంటీర్లు బుధ వారం ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో ఏ లవరాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు 2019 ఆగస్టు నుండి 2024 మార్చి వరకు ఐదు సంవత్సరాలు వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు ఇంటింటికి అందించామని 2024 మార్చిలో కొన్ని అన్ని కారణముల వల్ల వాలంటీర్ వృత్తికి రాజీనామా చేసినాము ఈ ఐదు సంవత్సరాల కాలంలో మేము అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని తిరిగి మమ్ములను విధుల్లో కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు.

అశోక్ గజపతిరాజు 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - డెంకాడ : బుధవారం మాన్సాస్-చైర్మన్, పి.అశోక్ గజపతి రాజు 74వ పుట్టినరోజును పురస్కరించుకొని ఎం.వీ.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్, ఎం.వీ.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ) క్యాంపస్‌లో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. డా.కె.వి.ఎల్ రాజు, కరస్పాండెంట్- మాన్సాస్, డైరెక్టర్ పి.సీతా రామరాజు, ప్రిన్సిపల్ డా. ఆర్.రమేష్, ఆల్ డీన్స్, హెచ్ఓడిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు, ఈరోజు క్యాంపస్‌ని సందర్శించిన అశోక్ గజపతి రాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్-ఎంవీజీఆర్, మహారాజా ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ సెంటర్, విజయనగరం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని 81 యూనిట్ల రక్తదానం చేసి విజయవంతం చేశారు. డా.ఎం.అనిల్ ప్రకాష్, కోఆర్డినేటర్- ఎన్.సి.సి/ ఎన్.ఎస్.ఎస్/యాంటీ ర్యాగింగ్, శ్రీ. ఎస్.షణ్ముఖ రావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు : ఎస్ఐ దామోదరావు

విశాలాంధ్ర - గరివిడి : పట్టణంలో పశు వైద్య కళాశాల అవరణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా "మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా" గురించి అవగాహన కార్యక్రమము, కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శ్రీనువాసరావు అధ్యక్షతన జరపబడినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మత్తు వ్యసనాలని, వాటి బారిన పడకుండా విద్యార్థిని విద్యార్థులు దేశ బద్రత మరియు సామాజిక బద్రతను కాపాడాలని పేర్కొన్నారు. ప్రతిరోజు యోగా చేయడం, మంచి పుస్తకాలను చదవటం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన గరివిడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ యల్. దామోదర్ విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలనదినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, వివిధ రకాల మాదకద్రవ్యాల గురించి, వాటిని సేవించకుండా యువత తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. నిత్యం మనచుట్టూ జరిగే మాదకద్రవ్యాల నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో భాగంగా, వ్యాస రచనపోటీలను నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందిన విద్యార్థిని విద్యార్థులకు ధృవపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ప్రకాష్ కుమార్, డా.వై.ఆర్. అంబేద్కర్, డా. ఇక్బాల్ హైదర్, డా.షేక్ మస్తాన్ బి, %బూూ%, డా. సుధారాణి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అశోక్ గజపతిరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి వర్యులు, పూసపాటి అశోక్ గజపతిరాజు జన్మదినం సంద ర్భంగా బుధవారం విజయనగరం డివిజన్లో టిడిపి శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సింహాచలం దేవ స్థానం, పైడితల్లి అమ్మవారి దేవస్థానం వేదపండితులు దీవెనలు అందించారు. బంగ్లాలో అశోక్ గజపతిరాజును కలిసి పలువురు ప్రముఖులు రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్యేలు పతివాడ నారాయణస్వామి నాయుడు , ఆర్.పి.భంజ్ దేవ్ , బొబ్బిలి చిరంజీవులు , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు , కంది చంద్రశేఖర్ తదితరులు. శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు : తెదేపా నాయకులు మద్దాల ముత్యాలరావు గారి ఆధ్వర్యంలో 14వ డివిజన్ కొత్తపేట ముత్యాలమ్మ కోవెల వద్ద గల స్వామి వివేకానంద ప్రభుత్వ పాఠశాలలో 400 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం స్టీల్ ప్లేట్స్ మరియు స్టీల్ గ్లాసులను, పుస్తకాలు మరియు స్టేషనరీ ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి చేతుల మీదుగా పంపిణీ చేసారు. తెదేపా నాయకులు అవనాపు విజయ్ గారి ఆధ్వర్యంలో పూల్ బాగ్ కోలనీలో గల ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల యాజమాన్యం వారికి పూసపాటి అశోక్ గజపతి రాజు గారి చేతుల మీదుగా వాషింగ్ మెషిన్ ను మరియు విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేసారు. తెదేపా నాయకులు ఏ.ఏ. రాజు గారి ఆధ్వర్యంలో 37 డివిజన్ వీటీ అగ్రహారం బి.సి.కాలనీ లో 270 మంది పేద ప్రజలకు చీరలు, 5 కేజీల బియ్యం ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మరియు ఉచిత రక్తపరిక్ష, ఉచిత మందులు పంపిణీ చేశారు. 20వ వార్డు శాంతినగర్ లో పార్టీ నాయకులు సుంకరి శ్రీను తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరం ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు, ఈ రక్తదాన శిభిరంలో 18 మంది రక్తదానం చేశారు. ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్, కరస్పాడెంట్, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రారంభించారు, ఈ రక్తదాన శిభిరంలో 75 మంది రక్తదానం చేశారు. తెదేపా నాయకులు ముద్దాడ మధు ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల అతిథి గృహంలో ఉన్నవారికి అల్పాహారం ఏర్పాటు అందజేశారు. విజయనగరం పేర్ల వారి వీధిలో గల డెఫ్ అండ్ డమ్ పాఠశాల విద్యార్థులను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకోను నిమిత్తం పూసపాటి అశోక్ గజపతి రాజు గారి కుటుంబ సభ్యులు మరియు పార్టీ నాయకులు రూ. 1,17,000/- లు విరాళంగా పూసపాటి అశోక్ గజపతి రాజు గారి చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యం వారికి అందజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వినియోగం వలన విచక్షణ కోల్పోతారు

విశాలాంధ్ర - చీపురుపల్లి : మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల వినియోగం వలన విచక్షణ కోల్పోతారని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖ రావు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య నిషేధనా సందర్భంగా బుధవారం పట్టణంలోని పలు కళాశాలల విద్యార్థులతో ఆయన మాదక్ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలు ప్రమాదాలు పై అవగాహన కల్పిస్తూ స్థానిక సర్కిల్ కార్యాలయం నుండి చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాలను, పదార్థాలను వినియోగించరాదని తద్వారా విచక్షణ కోల్పోతారని, మత్తు పదార్థాలతో విచక్షణ కోల్పోయి పలు నేరాలకు పాల్పడతారని సిఐ షణ్ముఖరావు తెలిపారు.. మాదక్ద్రవ్యాలు వినియోగం వలన విచక్షణ కోల్పోయిన వారు వివిధ రకాల కేసులలో మునిగి ముద్దా యిలుగా మారి తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటారని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వినియోగము మత్తు పదార్థాలు వినియోగము నిషేధించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీపురుపల్లిలో మాదకద్రవ్యాల వినియోగం నిషేధంపై ర్యాలీ చేపట్టామని సిఐ షణ్ముఖరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే క్రాంతి కుమార్ నాయుడు, చీపురుపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, హెూంగార్డులు, పట్టణంలో గల పలు కళాశాలల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనమవుతోందని సిఐ వెంకటేశ్వర రావు, ఎస్ఇబి సిఐ తేజో వెంకట కుమార్ వెల్లడించారు. నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం, రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగానికి యువత దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయం రవాణా చేసినా 100 డయిల్ చేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా కేసులో యువత చిక్కుకుంటే 10 సంవత్సరాలుపైబడి జైలు శిక్ష పడుతుందని చెప్పారు. విద్యార్థులు వీటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతి నగరంలో నూతనంగా ప్రారంభించిన శ్రీ భవిష్య కాలేజీ ఆవరణలో బుధ వారం స్థానిక అగ్నిమాప క కేంద్రం అధికారి ఎం ఎస్వి రవిప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు ప్రధానంగా గ్యాస్ సిలిండర్లు కారణంగా ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలి అని సూచనలు సలహాలు ప్రాక్టికల్గా చేసి చూపించారు చూపించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఎస్ కే.జగదీష్ పాల్గొన్నారు.

గంజాయి, మద్యం మత్తుకు యువతీ యువకులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : నేటి యువత యువకులంతా గంజాయి, మద్యము పదార్థాలు జోలికి దూరంగా ఉండాలని విద్య పైన ప్రత్యేక దృష్టి సారించాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మత్తు పదార్థాలు నిషేధిత దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు నుండి పట్టణంలో పలు సెంటర్లో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి మురళి మోహన్ కుమార్, న్యాయవాదులు, గుమస్తాల సంఘం నాయకులు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు దుర్వినియోగం వినియోగం పైన విద్యార్థులు తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి మోహన్ మురళి కుమార్, మంతిని సింహాచలం, దాసరి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

బట్టికాలువ ఆధునీకరణకు అధికారుల అంచనా

విశాలాంధ్ర - భోగాపురం : ఎమ్మెల్యే లోకం మాధవి ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు భోగాపురం బట్టి కాలువ ను పరిశీలించారు.నీటి పారుదల జె.ఇ కనక మహాలక్ష్మి బుధవారం బట్టికాలువ ను పరిశీలించి చిన్న వీధి నుంచి గంగరాలు చెరువు వరకు కొలతలు తీసుకున్నారు. బట్టికాలువ పనులు చేపట్టడానికి అంచనా విలువ సిద్ధం చేయమని ఎమ్మెల్యే మాధవి ఆదేశించారని కూటమి నాయకులు తెలిపారు. గతంలో చేలా సార్లు అధికారులు వచ్చి కాలువను పరిశీలించి వెళ్లారు. కానీ పనులు జరగలేదు. ప్రస్తుతం అలా జరగకుండా దీనిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపి బట్టి పనులు కాలువను ఆధునీకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పల్లంట్ల జగదీశ్,పల్ల రాంబాబు, జక్కపు రవి,బొల్లు త్రినాద్,మాత నవీన్, సంగం అప్పలసూరి, బొడ్డ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జీవో 117 ను రద్దు చేయాలి : యుటిఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - జామి : ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభు త్వం జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని మండల యుటిఎఫ్ నాయ కులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన జామిలోని అల్లు వీధి ప్రాథమిక పాఠశాలలో మండల యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జే. ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియం కొనసాగించాలన్నారు. అలాగే ఈ ఏడాది నుంచి ప్లస్ టు గా ఏర్పాటైన జామి ఉన్నత పాఠశాలలో ఇంటర్ విద్యకు అవసరమైన , అర్హులైన అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రభుత్వ బడులను రక్షించుకుందాం అనే అంశం పై రూపొందించిన ప్రత్యేక కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వాసుదేవరావ్, ఎం.తాతమనాయుడులతో పాటు యుటిఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

యంత్రం సహాయంతో పొడిఎద సాగు పద్ధతి లాభదాయకం

విశాలాంధ్ర - రాజాం : విజయనగరం జిల్లా రాజాం నియోజక వర్గం, సంతకవిటి మండలం పోతల జగ్గుపేట గ్రామములో యంత్రం సహాయంతో పొడి ఎద పద్ధతి లో వరి సాగు రైతులకు లాభదాయకమని డాక్టర్ రెడ్డిస్ ఫౌండేసన్ ప్రాంతీయ మేనేజర్ దేవుడు బాబు అన్నారు, సంతకవిటి మండలం పోతల జగ్గు పేట గ్రామానికి చెందిన సురవరపు లక్ష్మణరావు, సురవరపు గోవిందరావు, ఆడంగి రామారావు, మజ్జి కోటేశ్వరరావు, రెడ్డిస్ ఫౌండేషన్ కార్యాలయం నుంచి ఎరువులు విత్తనాలు ఓకేసారి వేసే యంత్రాన్ని పెట్టికం సీడ్రిల్ తెచ్చి సుమారు 10 ఎకరాల్లో ఎద పద్ధతి వరి సాగు చేయాలని నిర్ణయించడంతో ప్రాంతీయ మేనేజర్ దేవుడు బాబు పరిశీలనకు వచ్చి మాట్లాడారు, దీని ద్వారా కూలీలు ఖర్చు అధిగ మించవచ్చు సమయం కూడా ఆదా చేయవచ్చు విత్తనాలు ఖర్చు కూడా తగ్గుతుంది అని అన్నారు.

వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

జిల్లా అధికారులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్ష

విశాలాంధ్ర - విజయనగరం : ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, అతిసార, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున సంబంధిత ప్రభుత్వ శాఖలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర చిన్న పరిశ్రమలు,సెర్ప్ ,ఎన్ ఆర్ ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తగిన కార్యాచరణ ప్రణాళిక రుపొందించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వర్షాకాలంలో జనావాసాల మధ్య నీటి నిల్వలు లేకుండా చూడటం, తాగునీటి వనరులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టడం, నీటి వనరులు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి చర్యలపై దృష్టి సారించి వ్యాధుల నియంత్రణకు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. ఏ కారణాలతో యీ వ్యాధుల వ్యాప్తికి అవకాశం వుందో తెలియజేస్తు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. వ్యాధుల కారణంగా ఏ ఒక్క మరణం సంభవించడానికి వీల్లేదు రానున్న రోజుల్లో సాంక్రమిక వ్యాధుల కారణంగా జిల్లాలో ఏ ఒక్క మరణం కుడా సంభవించడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్పష్టం చేసారు.. రెవిన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న క్షేత్ర స్థాయిలో వ్యాధుల నియంత్రణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జూలై 1 నుంచి ఆగష్టు 31 వరకు జిల్లాలో డయేరియా నియంత్రణ పై ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నందున యీ కార్యక్రమాన్ని వినియోగించుకొని ప్రజల భాగస్వామ్యంతో వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు సమీప గ్రామాల్లో మలేరియా ప్రబలే అవకాశం వున్నందున ఆ ప్రాంతాల్లో దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. గంట్యాడ, ఎస్.కోట మండలంలోని గిరిజన ప్రాంతాల్లోని స్కూళ్లు, హాస్టళ్లు వంటి ప్రదేశాల్లో సెలవు రోజుల్లో స్ప్రేయింగ్ చేయించాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఎస్.వి.భాస్కర రావు జిల్లాలో చేపట్టిన వ్యాధుల నియంత్రణ చర్యలను, గత సంవత్సరం ఈ సంవత్సరం నమోదైన సాంక్రమిక వ్యాధులకు సంబంధించిన కేసుల వివరాలను మంత్రికి వివరించారు. గత ఏడాది మొత్తంలో 444 డెంగీ కేసులు, 439 మలేరియా కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 69 డెంగీ కేసులు, 283 మలేరియా కేసులు నమోదు అయినట్లు వివరించారు. గత ఏడాదితో పోల్చినట్లయితే డెంగీ కేసుల్లో తగ్గుదల వుందన్నారు. జిల్లాలోని ఐదు పి.హెచ్.సి.ల పరిధిలోనే 65 శాతం మలేరియా కేసులు నమోదయ్యాయని డి.ఎం.హెచ్.ఓ. తెలిపారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం ద్వారా నీటి వనరుల క్లోరినేషన్ ప్రతి పదిహేను రోజులకు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నామని ఎస్.ఈ. ఉమాశంకర్ చెప్పారు. ప్రతి పంచాయతీలో దోమల నియంత్రణకు ఫాగ్గింగ్ యంత్రాలను వినియోగిస్తున్నట్టు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా వివరించారు. ప్రతి పంచాయతీకి నీటి నాణ్యత తనిఖీ పరికరాలను కూడా కొనుగోలు చేసామని చెప్పారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు నిధులు అందుబాటులో వున్నాయని డి.పి.ఓ. వివరించారు. ఈ సందర్భంగా తాగునీటిలో వ్యాధుల వ్యాప్తికి కారక దోమలను గుర్తించి వాటిని నిర్మూలించే విధానాన్ని వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించే విధంగా జిల్లా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో చేపడుతున్న దోమల నియంత్రణ చర్యలపై మునిసిపల్ కమిషనర్ లు ఎం.ఎం.నాయుడు, రామప్పల నాయుడు, బాలాజీ ప్రసాద్, రామలక్ష్మి వివరించారు. సమావేశంలో ఆర్.డి.ఓ.లు బి.శాంతి, ఎం.వి.సూర్యకళ, ఇన్ ఛార్జ్ ఆర్.డి.ఓ. మురళీకృష్ణ, జి.జి.హెచ్. సూపరింటేన్డేంట్ డా.ఎస్.అప్పల నాయుడు, డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు వై.మణి, కె.రాణి, బాల సుబ్రహ్మణ్యం, అచ్యుత కుమారి తదితరులు పాల్గొన్నారు.

పూసపాటి అశోక్ అశోక్ గజపతి రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - డెంకాడ : తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం విజయనగరం ఆయన బంగ్లాలో శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు మాజీ నీటి ఆనకట్ట ఛైర్మన్ కలిదిండి రంగరాజు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ డా అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీల ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శత శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ప్రభుత్వ శాఖల సమీక్షను వైద్య ఆరోగ్య శాఖతో కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పి.హెచ్.సి.ల్లో జరుగుతున్న ప్రసవాలపై ఆరా తీసారు. జిల్లాలోని ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోనూ ఇకపై ప్రసవాలు జరగాలని స్పష్టం చేసారు. జిల్లాలోని పది ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఒక్క ప్రసవం కుడా ఆసుపత్రిలో జరగలేదని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కర్ రావు వివరించగా ఆయా పి.హెచ్.సి.ల్లో రానున్న రోజుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేసారు. నిర్మాణం పూర్తయిన పి.హెచ్.సి. భవనాలను వినియోగంలోకి తీసుకు రావాలని డి.ఎం.హెచ్.ఓ.ను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా వున్నా వైద్యాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల లభ్యత గురించి తెలుసుకున్నారు. అవసరమైన మేరకు మందులు అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో వున్నట్టు డి.ఎం.హెచ్.ఓ. తెలిపారు. జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీసారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ విభాగంలో వసతులు లేనట్లు తెలుస్తోందని ఆ విభాగాన్ని అవసరాలకు తగ్గట్టు విస్తరించేందుకు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచనల మేరకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా టెస్టింగ్ కు అదనంగా మరో లాబొరేటరీ ని ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేయాలని ఆసుపత్రి సూపరింటడెంట్ డా.అప్పల నాయుడుకు చెప్పారు. జి.జి.హెచ్.లో పడకల కొరత వుందని సూపరింటడెంట్ వివరించారు. ఆసుపత్రి సలహా కమిటి సమావేశం నిర్వహించి ప్రతిపాదనలు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

చిన్న చిన్న కాలువలలో కూడా పూడికలు ఉండరాదు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని ప్రధాన కాలువలతో పాటు, చిన్న చిన్న కాలువలలో కూడా పూడికలు ఉండరాదని పారిశుధ్య సిబ్బం దికి నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఆదేశించారు. బుధవారం 49వ డివిజన్ కంటోన్మెంట్, కేఎల్ పురం ప్రాంతాలలో పారిశుధ్య విధానం పట్ల క్షేత్రస్థాయి పర్యటన చేశారు. కంటోన్మెంట్ గణేష్ కోవెల సమీపంలో చాలా కాలంగా పూడిక పేరుకుపోవడంతో వర్షపు నీరు రహదారులపై ప్రవహిస్తుందని గమనించిన ఆయన బుధవారం అక్కడికి చేరుకొని పూడికలు తీయించే పనులను యుద్ధ ప్రాతిపదికన సిబ్బందితో చేపట్టారు. ఆయనే స్వయంగా పూడిక ఉన్న కాలువల వద్దకు సిబ్బందిని తీసుకువెళ్లి పరిస్థితిని చక్కదిద్దాలని సూచించారు. ఇంతకాలంగా కాలువల్లో పూడిక పేరుకుపోయినా తొలగించ లేదంటూ పారిశుధ్య సిబ్బంది, కార్యదర్శి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వీధులలో పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కాలువల ద్వారా వర్షపునీరు ప్రవాహానికి అడ్డంకి లేకుండా చూడాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను యుద్ద ప్రాతిపదికన తొలగించాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. రహదారులపై కాలువనీరు ప్రవహించకుండా చూడాలని అందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం ప్రజారోగ్య విభాగం తయారుచేసిన వ్యర్థపదార్థాలతో ఆకర్షణీయ పూల కుండీలను పరిశీలించారు. నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో వాటిని ఏర్పాటు చేయడాన్ని చూసి, వాటిని రూపొందించిన ప్రజారోగ్య సిబ్బందిని అభినందించారు.

డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ : ఎస్ఐ లోకేశ్వరరావు

విశాలాంధ్ర - మెరకముడిదాం : సోమలింగాపురం జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ రవాణా వ్యతిరేక దినోత్సవ సందర్భంగా బుధవారం నాడు బుధరాయ వలస ఎస్ఐ బిలోకేశ్వరరావు ఆధ్వర్యంలో సోమలింగాపురంలో ఉన్నా జూనియర్ కాలేజ్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు, ప్రజలకు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే యువత ప్రజలు శారీరకంగా మానసికంగా జ్ఞాపక శక్తిని కోల్పోయి నేరాలకు పాల్పడటం జరుగుతుంది. జైలు శిక్ష అనుభవించడంతో పాటు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించడం జరిగింది. అంతేకాకుండా మీ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను గుర్తుపెట్టుకుని మీ టీనేజ్ వయస్సును సక్రమమైన పద్ధతిలో అలవర్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని మాలాగే ప్రయోజకులు అవుతారని. బుధరాయవలస ఎస్సై బి లోకేశ్వరరావు విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు యువత పాల్గొనడం జరిగింది.

బొడ్డవరలో మలేరియా మాసోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని బొడ్డవర గ్రామంలో కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు బి.శిరీష్, డాక్టర్ ఎన్.మానస, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవ ర్యాలీని బుధవారం నిర్వహించారు. బొడవర జంక్షన్ నుండి గాదిల్లోవ రోడ్డులో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.శిరీష మాట్లాడుతూ వర్షాకా లంలో నీరు నిల్వ ఉండుట వలన దోమలు ఎక్కువగా ఉత్పత్తి అయి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వాడాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. జ్వరము వచ్చిన వెంటనే ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రంలో పనిచేయుచున్న సిబ్బందిని వెంటనే సంప్రదించాలని తెలియజేసారు. ఈ ర్యాలీలో బొడ్డవర పంచాయతీ సర్పంచ్ దేవాపురపు మీనా, ఉప సర్పంచ్ శ్రీరాములు, గ్రామపెద్దలు మురళీ రాజు, దారపర్తి సర్పంచ్ బడ్నాన సన్యాసిరావు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ర్యాలీ





విశాలాంధ్ర - రాజాం : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ, రాజాం ఆధ్వర్యంలో తేదీ 26-06-2024 న ఉదయం గం.9.00లకు మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సంధర్భముగా రాజాం టౌన్, రూరల్ మరియు ఎక్సైజ్ పోలీసుల సహకారంతో రాజాం కోర్ట్ నుండి అంబేడ్కర్ జంక్షన్ వరకు రాజాంలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్తులతో రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ అధ్యక్షతన ర్యాలీని నిర్వహించి అంబేడ్కర్ జంక్షన్ వద్ద మానవహారాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ ర్యాలీలో అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి కాలములో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా ఎక్కువ అయిందని, అనేక మంది బానిసలు అవుతున్నారని అన్నారు. కాబట్టి ముఖ్యముగా యువత మాదకద్రవ్యాలకు బానిసలూకాకుండా జాగ్రత్త పాడాలని, బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం చట్ట విరుద్ధమే కాకుండా ఆరోగ్య పరముగా అనేక దుష్పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. కాబట్టి అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటిని అందరూ కలిసికట్టుగా నిషేదించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో రాజాం జూనియర్ సివిల్ జడ్జ్ పి.యెస్.వి.బి. కృష్ణ సాయి తేజ , రాజాం రూరల్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస రావు పాల్గొని మాదక ద్రవ్యాలను నిషేదించాలని పిలుపునిచ్చారు. రాజాం టౌన్ ఎస్ఐ. వై.రవికిరణ్, రాజాం ఎక్సైజ్ ఎస్ఐ.ఎస్. చంద్రశేఖర్ రావు, రాజాం బార్ అసోసియేషన్ నుండి ప్రభుత్వ న్యాయవాది. ఎస్. పోలరావు, న్యాయవాదులు ఆర్.ఈ.సి.హెచ్. జయదేవ్, వై.ఈశ్వరరావు, సి. హెచ్.శంకరరావు, రాజాం రెడ్ క్రాస్ మెంటర్ పి.చైతన్య కుమార్, మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నీలకంట యాదవ్, రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్-శ్రీమతి పి.స్వప్న హైందవి, రాజాం టౌన్ మరియు ఎక్సైజ్ పోలీసు సిబ్బంది, మండల న్యాయసేవ సంస్థ సిబ్బంది, జిఎస్ఆర్, ఆదిత్య, శ్రీచైతన్య, గాయత్రి, కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటుగా ఇతర కళాశాలల విధార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజుకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకి హార్దిక జన్మదిన శుభాకాంక్షలను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం తెలిపారు. విజయ నగరంలోని అశోక్ గజపతి రాజుని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే లలితకుమారి కలుసుకున్నారు.

అశోక్ గజపతిరాజుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి వర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం అశోక్ బంగ్లాలో ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ప్ శాఖ మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

సమీకృత వసతి గృహ అభివృద్ధికి పది లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశాం

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలో ఉన్న సమీకృత వసతిగృహంలో అనేక సమస్యలు ఉన్నాయి అని స్థానిక జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష వైస్సార్ పార్టీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. సమీకృత వసతి గృహం సమస్యలను జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్లగా హాస్టల్ లో మౌలిక సదుపాయాలు కోసం సుమారు జడ్పీ నిధులు 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని వారు తెలిపారు. , ఈరోజు చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పంచాయతీ రాజ్ జె. ఈ. రమేష్ తదితరులు సమీకృత వాసితి గృహమును సందర్శించి జరిపిన అభివృద్ధి పనులను పరిశీలించారు, జడ్పీ నిధులు పది లక్షల రూపాయలుతో హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ మరుగుదొడ్లు నిర్మాణం, అన్ని గదులకు విద్యుద్దీకరణ పనులు, తలుపులు ఏర్పాటు అలాగే బోర్, మోటార్ కూడా వెయ్యడం జరిగింది, అని వారు తెలిపారు. అనంతరం వారు హాస్టల్ విద్యార్థులు తో కూడా మాట్లాడి వారికి ఇంకేమి అయిన సమస్యలు ఉంటే తెలియ చేయాలని అడిగారు. ఇంకా సమస్యలు ఉంటే వెంటనే జిల్లాపరిషత్ చైర్మన్ దృష్టిలో పెట్టి మంజూరు చేస్తామని వారు విద్యార్థులకు తెలిపారు, హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడం వలన ఈ విద్యా సవత్సరం లో సుమారు 60 మంది వరకు విద్యార్థులు కొత్తగా జాయిన్ అయ్యారు అని వార్డెన్ తెలియజేసారు, ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వైస్సార్ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జె.ఈ రమేష్, వార్డెన్ సత్య న్నారాయణ, స్కూల్ ఉపాధ్యాయులు కందిగోపి, రాజు మాస్టర్, ప్రభాత్, మురళి, నాగచైతన్య, ఆనంద్, వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

వ్యాధులు నివారణకు కార్యాచరణ రూపొందించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, అతిసార, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున ప్రజారోగ్య విభాగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రుపొందించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను, సిబ్బందికి నగర పాలక సంస్థ కమిషనర్ ఎం ఎం నాయుడు ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నియంత్రణపై బుధవారం కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో జనావాసాల మధ్య నీటి నిల్వలు లేకుండా చూడటం, తాగునీటి వనరులు కలుషితం కాకుండా చర్యలు చేపట్టడం, నీటి వనరులు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయడం, పారిశుధ్య నిర్వహణ వంటి చర్యలపై దృష్టి సారించి వ్యాధుల నియంత్రణకు సిబ్బంది సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. మలేరియా, డెంగీ కేసులు పెరగకుండా దోమల నిర్మూలన చర్యలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి పాల్గొన్నారు.

సిబీఎం పాఠశాల రెన్యువల్ చేయించి, పాఠశాలను ఇక్కడే కొనసాగిస్తాం

పాఠశాల కరస్పాండెంట్ ఎం రత్నకుమార్

విశాలాంధ్ర - బొబ్బిలి : సిబిఎం గర్ల్స్ హైస్కూల్ ను రెన్యువల్ చేయించి,ఇదే స్థలంలో కొనసాగిస్తామని ఏవరు ఎటువంటి అపోహలుకు గురి కావద్దని సిబిఎం పాఠశాలల కరస్పాండెంట్ ఎం రత్నకుమార్ బుధవారం విలేకరులకు, సిబిఎం సంఘం నాయకులు కు తెలిపారు. గత కొంతకాలంగా సిబీఎం పాఠశాల రెన్యువల్ చేయక పోవడంతో పాఠశాల మూసి వేస్తారని, వేరే చోటుకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి.పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రుల అభిప్రాయం మేరకు,అదేవిధంగా సిబిఎం చర్చి ప్రతినిధుల అభిప్రాయం మేరకు, ఇతర పెద్దల అభిప్రాయం మేరకు పాఠశాల నిర్వహణ, అభివృద్ధి కి సహకరించాలని రారు. పాఠశాల నిర్వహణ కు సంబంధించిన శాఖల నుండి అనుమతులు కొరకు సహకరించాలని కోరారు.పాఠశాలను వేరే చోటుకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారని తప్పుడు ప్రచారం జరుగుతోందని ఖండిం చారు. బుధవారం పాఠశాలలో పాఠశాల నిర్వహణ పై అభివృద్ధి పై విద్యార్థిని తల్లి దండ్రులు తో కరస్పాం డెంట్ రత్నకుమార్ సమావేశం నిర్వహించారు.సమావేశం జరుగు తుండగా పాఠశాల ను వేరే చోటుకు తరలించడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు అనుమానం తో సిబీఎం సంస్థ నాయకులు, సిపిఎం నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల కరస్పాండెంట్ ను ఏవరి అనుమతి తో పాఠశాల ను వేరే చోటుకు తరలించడానికి ఏవరు మీకు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు.పాఠశాలను అభివృద్ధి చేస్తామని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సహకరించాలని కోరారు.సిబీఎం సంస్థ సంఘం నాయకులు సహాయ సహకారాలు అందజేస్తుమని హామీ ఇచ్చారు. కోమటి పల్లి గ్రామంలో ఐదు ఎకరాల విస్తీర్ణం లో ఒకటి వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ వరకు నిర్వహిస్తామని తెలిపారు. సీబీఎం పాఠశాల విస్తీర్ణం ఒక ఎకరం 20 సెంట్లు కాగా,సిబిఎం పాఠశాలకు చెందిన ఐదు ఎకరాల 20 సెంట్లు త్వరలోనే చట్టబద్ధంగా స్వాధీనం చేసుకొని,అభివృద్ధి చేస్తామని తెలిపారు.బొబ్బిలిలో ఉన్న ప్రజలు మరియు దాతల సహకారంతో సిబిఎం పాఠశాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.త్వరలో జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలను కూడా ప్రారంభిస్తామని తెలిపారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. ఈరన్న బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.సంతోష్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో పడి వారి యొక్క భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని, కాబట్టి వీటికి దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు దుర్వినియోగం చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడినట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేయాలని తెలిపారు. కాల్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని విద్యార్థులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి .హెచ్ .కేశవరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి 1989 నుండి ప్రతి సంవత్సరం జూన్ 26 నిర్వహిస్తుందని ఈరోజున మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే నష్టాలను అందరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.ఈరన్న, పి.భాస్కరరావు , ఎన్సీసీ ఆఫీసర్ ఎస్. కె.వలీ ఖాన్ ,అధ్యాపకులు డాక్టర్. లక్ష్మి, అప్పలరాజు, కె.భాస్కరరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో "గంజాయి వద్దు- చదువే ముద్దు", "గంజాయికి దూరంగా ఉందాం- చదువుకు దగ్గరగా ఉందాం" అని నినాదాలు చేశారు.

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర - లక్కవరపుకోట : మండలంలోని రంగాపురం పరిధిలోగల మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బుధవారం సంద ర్శించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె పాఠశాలలో తరగతి గదులు వసతి గృహ బాత్రూమ్ లను, విద్యా సామగ్రి, కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించి పిల్లలు ను విద్యా వసతి హాస్టల్ సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో గల నెల్లిమర్ల పాఠశాలతో పోటీపడి ముందంజలో నిలిచారని గడిచిన విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరంలో ఇంకా ఎక్కువ ర్యాంకులు సాధించి విద్యార్థులు ముందంజలో ఉండాలని అన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు అనంతరం చందలూరు గ్రామానికి చెందిన సాహసం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాచవరపు గణేష్ వారి సహకారంతో పిల్లలకు మూడు ఉచిత కంప్యూటర్స్, ఒక ప్రాజెక్టర్, పుస్తకాలు పెట్టుకోవడానికి ఒక రేగ్ అందించడం జరిగింది అని తెలిపారు. చదువుకున్న పిల్లల కోసం ఎంత మంచి సేవా కార్యక్రమం చేసిన మాచవరపు గణేష్ ని ఆమె అభినందించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని తమ ఆశీస్సులు మాచవరపు గణేష్ కు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎం పి పి కొల్లి రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జి ఇందుకూరి శ్రీను రాజు, గొప్ప దుర్గా ఉమేష్, పాఠశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ పాత్రో, నెల్లిమర్ల ప్రిన్సిపల్ సిహెచ్ రామ్మోహిని, సాహసం రాష్ట్ర ఎడ్యుకేషన్ అడ్వైజర్ వేణుగోపాలరావు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - భోగాపురం : స్థానిక రైతు భరోసా కార్యాలయంలో వ్యవసాయాధికారి హరికృష్ణ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భోగాపురం లో 600 ఎకరాలలో వరి సాగు అవుతుందని అన్నారు. ప్రస్తుతం ఎం.టి.యు -1121, బి.టి. పి. - 5204 రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సకాలంలో రైతులకు ఎరువులు అందిస్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయంలో సలహాలు సూచనలు కు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వరు పుల సుధాకర్, గుండపు సూరిబాబు, బాలిపల్లి సత్తిబాబు,పల్లా రాంబాబు,పల్లంట్ల జగదీశ్, జక్కపు రవి,బొల్లు త్రినాద్,మాత నవీన్, సంగం అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

వేపాడలో ఘనంగా వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రాపర్తి చిరంజీవి ప్రసాద్ మంత్రం చరణాలతో స్వామి వారికి పంచామృతాభిషేకము,నక్షత్ర హారతి కర్పూర హారతి పట్టు వస్త్రాలంకరణ అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మధు బృందంచే శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఎస్ కోట ఎన్ కె ఆర్ పురం ఆనందపురం వేపాడ వల్లంపూడి దబ్బిరాజుపేట చామలాపల్లి సింగరాయి వీలుపత్తి తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణము తిలకించారు.అనంతరం గ్రామ పెద్దలు భక్తులు నేతృత్వంలో నిర్వహించిన అన్న సమారాధనలో 3వేల మంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

రెండు నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : రెండు నూతన ఆర్టీసీ బస్సులను బుధవారం స్థానిక విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యే అతిధి విజయలక్ష్మి గజపతిరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ మాట్లాడుతూ విజయనగరం నుండి విజయవాడ వరకు ఈ రెండు నూతన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులు తిరుగుతాయని కావున ప్రయాణికులందరూ దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినుల సంఖ్య ఎందుకు తగ్గింది : జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విద్యాశాఖ, సంక్షేమ వసతిగృహాలపై సమీక్ష

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో పురుషుల కంటే మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, విద్యార్థుల్లో బాలికల నిష్పత్తి ఎందుకు తగ్గుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రశ్నించారు. దీనిపై అధ్యయనం చేసి, వారం రోజుల్లో తనకు నివేదిక సమర్పించాలని విద్యాశాఖను ఆదేశించారు. విద్య, అనుబంధ సంక్షేమ వసతి గృహాలపై తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షించారు.

వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి

జిల్లాలో 98 శాతం ప్రవేశాలు పూర్తి అయ్యాయని, విద్యార్థుల్లో లక్షా, 20వేల మంది బాలురు, లక్షా, 12వేల మంది బాలికలు ఉన్నారని డిఇఓ ప్రేమ్‌కుమార్ తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, మహిళల జనాభా ఎక్కువ ఉన్నప్పుడు, విద్యార్థినుల సంఖ్య ఎందుకు తగ్గుతోందని ప్రశ్నించారు. ఇతర జిల్లాల్లో మాత్రం విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉందని, ఇక్కడ మాత్రం తగ్గిందని అన్నారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించి, వారం రోజుల్లో తమకు ఖచ్చితమైన నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి శతశాతం ప్రవేశాలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్యపై నిగ్గు తేల్చాలని, ఎంఈఓల ద్వారా తనిఖీ చేయించి, వారం రోజుల్లో నివేదికను సమర్పించాలని అన్నారు. ఎంఈఓలు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ఫొటోలు తీసి తమకు పంపించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రశ్నించారు.

ఇంటర్ ఉత్తీర్ణతా శాతం పెరగాలి

ఇంటర్ విద్యపై సమీక్షిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణతాశాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరంలో కనీసం 80 శాతం ఉత్తీర్ణత లేకపోతే, ప్రిన్సిపాల్స్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతీ ప్రయివేటు కళాశాలను తనిఖీ చేసి, తనకు నెలరోజుల్లో నివేదిక అందించాలని ఆర్ఐఓను ఆదేశించారు. ఆయా కళాశాలల్లో మౌలిక వసతులు, బోధనా పద్ధతులు, పిల్లలపై యాజమాన్యం పెడుతున్న ఒత్తిడిని పరిశీలించి నివేదించాలని సూచించారు. వయోజన విద్యాశాఖ, బిసి సంక్షేమ, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలపై సమీక్షించారు. ఆయా పాఠశాలలు, వసతి గృహాల్లో శతశాతం ప్రవేశాలు జరగాలన్నారు. మౌలిక సదుపాయాలను కల్పించేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విస్తృతంగా క్షేత్ర పర్యటనలు

ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రతీ అధికారి విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. వారంలో సోమవారం తప్ప, మిగిలిన ఐదు రోజులూ పర్యటనలు చేసి, తనకు నివేదికలు అందజేయాలని సూచించారు. ప్రతీ అధికారి తప్పనిసరిగా ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, మధ్యాహ్నం నుంచి మాత్రమే సమా వేశాలను నిర్వహిస్తామని చెప్పారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే, మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో డిఇఓ ప్రేమ్‌కుమార్, ఆర్ఐఓ ఎం.ఆది నారాయణ, డివిఈఓ భీమశంకర్, వయోజన విద్యాశాఖాధికారి ఎ.సోమేశ్వర్రావు, జిల్లా బిసి సంక్షేమాధికారి కె.సందీప్‌కుమార్, సాంఘిక సంక్షేమాధికారి రాంగోపాల్, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల జిల్లా కన్వీనర్ పి.పద్మజ, ఎంజెపిబిసి రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సిహెచ్ రమా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ మృతి

విశాలాంధ్ర - బాడంగి : మండలం లోని గజరాయుని వలసలో ఎత్తయిన ఇంటికి పెయింటింగ్ వేస్తూ ప్రమాద వాసత్తు ఎత్తు నుంచి పడిపోగా పెయింటర్ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకోంది. స్థానిక పోలీసులు అందించిన వివరాల ప్రకారం, మెరకముడిదాం మండలం చిన్న మంత్రి పేటకు చెందిన రేగుల మహేష్ (38)అనే వ్యక్తి గా చెప్పారు. గజరాయుని వలస లోని నల్ల శ్రీరామ్ మేడ ఇంటికి రంగులు వేస్తూ వుండగా ఈ సంఘటన జరిగింది. ఎప్పటిలాగే బుధవారం కూడా రంగులు వేస్తున్న క్రమంలో ప్రమాదవసత్తు ఎత్తు మీద నుంచి కింద పడటంతో తలకు బలమైన గాయంతగిలి రక్తశ్రవం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు చెప్పారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐఆర్. జయంతి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని స్థానిక సిహెచ్ సీ లో భద్ర పరిచామని చెప్పారు.

వీసిపై న్యాయ విచారణ చేపట్టాలి : ఉత్తరాంధ్ర విద్యార్థి సేన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జేఎన్టీయూ గురజాడ విజయనగరం యూనివర్సిటీ వైస్ చాన్సులర్ (వీసి) అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, ఆ వీసీని విధుల నుంచి తక్షణమే తొలగించాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి డిమాండ్ చేశారు. నగరంలో ఓ హొటల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విసి అవినీతి అక్రమాల చిట్టాను వెల్లడించారు.

దేశంలో ఎంతో విశిష్టత కలిగిన విశ్వవిద్యాలయాల్లో జేఎన్టీయూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఒకటని, అటువంటి ప్రఖ్యాతి యూనివర్సిటీని భ్రష్ట పట్టించేలా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకట సుబ్బయ్య వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ వీరాభిమానిగా మెలిగే వెంకట సుబ్బయ్యను ఇక్కడ యూనివర్సిటీ విసీగా నియమించడంతో దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన జేఎన్టీయూ యూనివర్సిటీ ఖ్యాతి మసక భారే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో కనీస వసతులు కల్పించాలని, మరో 29 ఇతర సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు ఈ ఏడాది జనవరిలో ఆందోళన చేసిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో 20 కోట్ల రూపాయలతో చేస్తున్న భవన నిర్మాణ పనులలో కనీస నాణ్యత, ప్రమాణాలను పాటించకుండా, క్వాలిటీ కంట్రోల్ తనిఖీ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, ఆ నిధుల నుంచి సుమారు రెండున్నర కోట్ల రూపాయలు వీసీ స్వాహ చేశాడని, తన ఆగడాలను ప్రశ్నిస్తున్న రిజిస్ట్రార్ ను తొలగించి, తనకు వత్తాసు పలికే రిజిస్టార్‌ను నియమించుకున్నారని మండి పడ్డారు. తన అక్రమాలు బయట పడతాయని ఈ ఆఫీసు విధానానికి స్వస్తిప లికారని తెలిపారు. పరీక్ష ఫలితాలు సకాలంలో వెల్లడించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పరీక్షలకు హాజరుకాని విద్యార్థులను పాస్ అయినట్లు, మంచి మార్కులతో పాస్ అవుతామనుకున్న విద్యార్థులను ఫెయిలవుతున్నట్లు వెల్లడించి విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఒక లక్ష దాటి కొనుగోలు చేసే ప్రతి వస్తువు ఈ ప్రోక్యుమెంట్ ద్వారా కొనాల్సి ఉన్నప్పటికీ ఓ ప్రైవేటు కంపెనీతో ఎంఓయూ చేసుకొని యూనివర్సిటీ నిధులను స్వాహా చేస్తున్నారని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పనిచేసే కొంత మంది సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ సిబ్బంది నుంచి వీసి డబ్బులను డిమాండ్ చేశాడని, డబ్బులు ఇవ్వలేని ఉద్యోగులను విధుల నుంచి తొలగిం చడంతో ఆ ఉద్యోగులంతా ఆనాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యాశాఖ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లిన కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు తనకు నచ్చిన వారికి యూనివర్సిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా చేర్చుకొని వారి సహకారంతో అర్హత లేని వారికి పదోన్నతలు కల్పిస్తున్నారని, యూనివర్సిటీ పరిధిలో గల ప్రైవేట్ కళాశాల నుండి భారీ స్థాయిలో వసూళ్లకు పాల్పడు తున్నారని, ఉద్యోగం ఇక్కడ చేస్తూ విశాఖలో నివాసం ఉంటూ విద్యార్థులకు అందుబాటులో లేకుండా పోతున్నారని ఆరోపించారు. వీసీ వేధింపులు తట్టుకోలేక ఓ మహిళా అధికారి పాలనా బాధ్యతల నుండి తప్పుకొని జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన విశాఖ జిల్లా అధ్యక్షుడు కంటుమల్లెడ్డి సూర్యనారాయణ, విజయనగరం జిల్లా అధ్యక్షుడు విసినగిరి నాగరాజు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ముల్లు మహేష్, వీసీ బాధితులు రవీంద్ర కుమార్ సింగ్, సనపతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మానసాదేవి ఆలయంలో జెడ్పీటీసీ వలిరెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం, రామలింగాపురం, పుర్రేయవలస గ్రామాల మధ్యన వెలిసియున్న దక్షిణ హరిద్వార్‌గా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ మానసాదేవి నాగశక్తి (స్వయంభు) ఆలయం 5వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు చీపురుపల్లి జడ్పిటిసి సభ్యులు మరియు వైయస్సార్సీపి విజయనగరం జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, శిరీష దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పిటిసి వల్లి రెడ్డి శిరీష దంపతులతో పాటు చీపురుపల్లి శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు ప్రభాత్ కుమార్, మహంతి మురళి, డబ్బాడ ఆనంద్, నాగచైతన్య, వెంకట్, వినోద్

దర్శించుకున్నారు. ఆలయపూజారి శ్రీనివాసనాయుడు, శిరీష దంపతులుచె ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం ఆలయ ధర్మకర్తలు పిన్నింటి రమణ, ఈశ్వరమ్మ దంపతులు, కుమారుడు శ్రీను, ప్రధాన అర్చకులు గౌరవంగా దుస్సాలువా కప్పి అమ్మవారు ఫోటో మరియు ప్రసాదం అందజేసి ఆశీర్వాదములు అందజేశారు, ఈ సందర్భంగా వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు మాట్లాతూ ఆలయ 5వ వార్షికోత్సవము గత మూడు రోజుల నుంచి జరుగుతున్నవి ఈరోజు చివరి రోజు అయిన అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం అదృష్టంగా భావించారు ఈ మహిమగల అమ్మవారు రోజుకొక అవతారంలో భక్తులకు దర్శనాలు ఇస్తారన్నారు బాల త్రిపుర సుందరిగా, గాయత్రీ దేవిగా, పూర్ణదేవిగా, మహాలక్ష్మి దేవిగా, కాత్యాయనీగా, సరస్వతి దేవిగా, లలితాదేవిగా, దుర్గాదేవిగా, మహిషాసుర మర్దిని గా, రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు దర్శనం ఇస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. ఆలయం దగ్గర భారీ అన్నదానం కూడా జరిగినది భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర - రాజాం : విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోండ్రు మురళీమోహన్ కి ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు. ఈరోజు సాయంత్రం రాజాం విచ్చేసిన కొండ్రు మురళీమోహన్ ఆంజనేయస్వామి గుడి, శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి గుడి, నవదుర్గ గుడి లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు పురోహితులు వేదమంత్రాలు చదివి ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. రాజాం రహదారులు మొత్తం పసుపు జెండాలతో, ఫ్లెక్సీలతో పసుపు మాయం అయ్యాయి. నియోజకవర్గ నాలుగు మండలాల నుండి వేల మంది వందలాది కారులలో విజయనగరం అయినాడ జంక్షన్ నుండి కార్ల ర్యాలీగా రాజాం ఆయన వెంట వచ్చారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్చాలి ఇచ్చి అభినందనలు తెలిపారు.

సీజనల్ రోగాలు నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : రానున్న సీజనల్ రోగాలు పై సంబంధిత శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని ఇంచార్జ్ రెవిన్యూ డివిజనల్ అధికారి పి.మురళి కృష్ణ ఆదేశించారు. బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్త చర్యలు పై అవగాహన చేపట్టాలని ఆదేశించారు. రెవిన్యూ డివిజినల్ కార్యాల యములో డివిజనల్ స్థాయి సంబంధిత శాఖ అధికా రులుతో సీజనల్ వ్యాధులకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలకు అవగాహన కలిపించాలని ఆదే శించారు. ఈ యొక్క సమావేశంలో తహాశీల్దార్ త్రినాథ్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి, పాల్గొన్నారు.

గంజాయి మద్యం మత్తు పదార్థాలు అలవాటుకు యువతీ యువకులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : సమాజంలో నేటి యువతీ యువకులు గం జాయి, మద్యం వంటి మత్తు పదార్థాలు వినియోగం కు దూరంగా ఉండాలని విద్య పైన ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత విద్యతో మంచి ఉద్యోగం సాధించాలని కుటుంబానికి సమాజానికి మంచి సేవలు అందించాలని పిలుపునిచ్చారు. బుధవారం పట్టణం దక్షిణ దేవుడి సెంటర్ వద్ద నుండి నిషేధ మత్తు పదార్థాలు గంజాయి మద్యం మత్తుకు అలవాటు పడి ఆరోగ్యం తో పాటు విలువైన జీవితాన్ని నాశనం చేసుకొని జైలు పాలు కావద్దని అవగాహన కల్పించారు. అనంతరం సిఐ నాగేశ్వరరావు ఆద్వర్యంలో వివిధ కళాశాలల కు చెందిన విద్యార్థులుతో యువతీ యువకులు చిత్తు కావద్దని పలు సెంటర్లో ర్యాలీ నిర్వహించారు.

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - రామభద్రపురం : మత్తు పదార్థాలకు యువత అంతా దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ అన్నారు. బుధవారము పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ బొమ్మ కోడలు వరకు శ్రీ వెంకటేశ్వర జూని యర్ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులచే మట్టి పదార్థాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యువ తను ఉద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాలు సేవించడం వలన యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. యువత అంతా చక్కగా చదువుకొని గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు కదలిరండి
ఎమ్మెల్యే లోకం మాధవి

విశాలాంధ్ర - భోగాపురం : ఎమ్మెల్యే లోకం మాదవి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నెల్లిమర్ల నియోజకవర్గాన్ని పారిశ్రామిక వాడగా మారుస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో చిన్న చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించి పారిశ్రామిక వేత్తలుగా మారాలనుకునే యువతకు మేము దన్నుగా ఉంటామని ఎమ్మెల్యే మాధవి అంటున్నారు. మిరకిల్ సంస్థల అధినేత లోకం ప్రసాద్, ఎమ్మెల్యే లోకం మాధవి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4 గంటలకు భోగా పురం జనసేన కార్యాలయం వద్ద సమావేశం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించాలని ఆసక్తి ఉన్న ఔత్సహికులు ఈ సమావేశానికి కదలి రావాలని కోరారు.

మాదకద్రవ్యాల దుర్వినియోగంపై న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రాజాం : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి జిల్లా న్యాయ సేవధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ, రాజాం ఆధ్వర్యంలో తేదీ 26-06-2024న సాయంత్రం 5.00 గం.లకు మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సంధర్భముగా రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో అధ్యక్షులవారు మాట్లాడుతూ నేటి కాలములో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా ఎక్కువ అయిందని, అనేకమంది బానిసలు అవుతున్నారని అన్నారు. కాబట్టి ముఖ్యముగా యువత మాదక ద్రవ్యాలకు బానిసలూకాకుండా జాగ్రత్త పాడాలని, బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం చట్ట విరుద్ధమే కాకుండా ఆరోగ్య పరముగా అనేక దుష్పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణాలో పిల్లలు యువతను భాగస్వాములుగా చేస్తున్నారని కాబట్టి అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటిని అందరూ కలిసికట్టుగా నిషేదించాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకువచ్చి ప్రజలలో అవగాహన పెంపొందించాలని అన్నారు. చట్టం తన పని తాను చేస్తుందని, సమాజములో ప్రతిఒక్కరు భాధ్యతతో వ్యవహరించి వీటిని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రాజాం జూనియర్ సివిల్ జడ్జ్ పి.యెస్.వి.బి.కృష్ణ సాయి తేజ మాట్లాడుతూ నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని, తల్లితండ్రులు, స్కూలు,కాలేజీల యాజమాన్యాలు అందరూ వీటిపై ప్రత్యేక ద్రుష్టిసారించి నివారణ కోసం పాటుపడాలని అన్నారు. రాజాం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.రామినాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఈ.సి. హెచ్. జయదేవ్, జనరల్ సెక్రెటరీ వై.ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఏం. శ్రీనివాసరావు, ప్రభుత్వ న్యాయవాది ఎస్. పోలారావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, రాజాం ఎక్సైజ్ ఎస్సై ఎస్.చంద్రశేఖర్ రావు, టౌన్ ఏఎస్ఐ లక్ష్మునాయుడు, వివిధ స్వచ్ఛంధ సంస్థల (జి సి క్లబ్, రెడ్ క్రాస్, మానవతా, ఏఎంసి ఫౌండేషన్, పర్యావరణ పరిరక్షణ సమితి) ప్రతినిధులు సభ్యులు కె.ఎస్. ప్రశాంత్ కుమార్, ఏ. వెంకట నాయుడు, ఆర్.వి.జె.నాయుడు, యు.నీలకంట యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయస్థానముల సిబ్బంది, మండల న్యాయసేవ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

42వ డివిజన్‌లో అశోక్ గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన జనసేన

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : 42వ డివిజన్, కామాక్షినగర్‌లో మాజీ కేంద్రమంత్రి వర్యులు, మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు), జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు పిడుగు సతీష్, జనసేన పార్టీ యువ నాయకుడు లోపింటి కళ్యాణ్ నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ పూసపాటి అశోక్ గజపతి రాజు నీతికి నిజాయితీకు, నిరాడంబరతకు మారుపేరని, వెలకట్టలేని దానధర్మాలు, విద్యాధానం చేసిన మహానుభావులు అశోక్ గజపతి రాజని, విలువలతో రాజకీయ సేవలు అందించిన ఆదర్శమూర్తి అశోక్ గజపతి రాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి యువ నాయకులు పిన్నింటి రమేష్, యాగాటి నలమహారాజు, బి.మధు, సంబాన శ్రీరామాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా పాల్గొన్నారు.

ఆర్టీసీ ఔట్సోర్సింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎ.పి.యస్.ఆర్.టి.సి. అవుట్సోర్సింగ్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ సెక్రెటరీ ఏ అశోక్ మాట్లాడుతూ, ఆర్టీసీ కాంట్రాక్టు ఉద్యోగు లుగా 7,300 మంది కార్మికులు కాంట్రాక్ట్ వ్యవస్థ థర్డ్ పార్టీ విధానంలో పని చేస్తున్నారని, థర్డ్ పార్టీ విధానం వల్ల చాలా నష్టపోతున్నామన్నారు. ఆర్టీసీలో థర్డ్‌పార్టీ విధానాన్ని రద్దు చేసి, నేరుగా సంస్థ నుంచి జీతం వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన అప్కాస్‌లో ఆర్టీసీని కలపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలను గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని కోరారు ఈ కార్యక్రమంలో. యూనియన్ నాయకులు తిరుపతి, రవి రామారావు , శివ పాల్గొన్నారు.